

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు | మంగళవారం 31 అక్టోబర్ 2023 | www.navatelangana.com

నోటాకు... ఓట్లు

- అభ్యర్థులు నచ్చక పోతే.. పెరుగుతున్న నోటా ఓట్లు
- ఈ సారి.....ఎన్నో...

అసెంబ్లీ ఎన్నికల్లో నోటాకు వచ్చిన ఓట్లు

నియోజకవర్గం	2014	2018
నకిరేకల్	1395	1331
దేవరకొండ	1166	1695
భువనగిరి	962	1347
మిర్యాలగూడ	957	1171
హుజుర్నగర్	852	1620
తుంగతుర్తి	852	1392
నాగార్జున సాగర్	775	1330
ఆలేరు	778	1464
సూర్యాపేట	722	820
కోదాడ	621	1240
మునుగోడు	558	3080
నల్గొండ.	493	1276
పార్లమెంట్ ఎన్నికలో		
నల్గొండ.	9305	5560
భువనగిరి.	10,921	12,021



ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైనది. ప్రజలకు పాలన అందించే ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు హక్కును వినియోగిస్తుంటారు. ఆయా పార్టీల నుండి అభ్యర్థులు పోటీ చేయగా వచ్చిన వారికి ఓటు వేస్తుంటారు. కానీ పోటీ చేసే అభ్యర్థులు నచ్చకపోతే ఏం చేయాలని ఆలోచనతో... 2008 సంవత్సరంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. అనేక వాదోప వాదనలు జరిగిన తర్వాత 'నోటా'(నన్ ఆఫ్ ది ఎబో, అంటే పై ఉన్న వారు ఎవరు కాదు)ను ఈవీయంలో చేర్చాలని సుప్రీంకోర్టు సూచించింది దీనిని 2014 ఎన్నికల నుంచి ఎన్నికల సంఘం ఈవీఎంలో నోటాను చేర్చింది పోటీలో ఉన్న వారెవ్వరు నచ్చకపోతే నోటా మీట నొక్కవచ్చు. అయితే జిల్లాలో జరిగిన రెండు అసెంబ్లీ ఒక పార్లమెంటు ఎన్నికల్లో నోటాకు ఒక శాతానికి మించి ఓట్లు పడకపోవడం గమనార్హం.

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిగతా 7లో...



ఎన్నికలు సవ్యంగా జరిగే విధంగా సమన్వయంతో పని చేయాలి

- ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తాం
- నేటి వరకు రూ.7.50 కోట్ల సొత్తు స్వాధీనం
- రెండు రాష్ట్రాల సరిహద్దు జిల్లాలో నిఘా పెంచుతాం
- సూర్యాపేట, పల్నాడు జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు

నవతెలంగాణ-మఠంపల్లి

తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు సవ్యంగా జరిగే విధంగా అంతర్ రాష్ట్ర జిల్లాల సూర్యాపేట, పల్నాడు అధికారులు సమన్వయంతో చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు వెంకట్రావు,శివశంకర్, రాహుల్ హెగ్డే,రవిశంకర్‌రెడ్డి లు అన్నారు.సోమవారం మండలంలోని నాగార్జున సిమెంట్స్ బైసన్ బోర్డు గెస్ట్ హౌస్‌లో ఇరు రాష్ట్రాల అంతర్ జిల్లా ల జిల్లాల పోలీస్,రెవెన్యూ,ఫారెస్ట్, ఎక్సైజ్, ఇన్‌కమ్ టాక్స్ అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇప్పటికే సూర్యాపేట జిల్లాలో రూ.7.50 కోట సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు.అందులో నగదు, బంగారం,లిక్కర్,బెల్లం వంటివి సీజ్ చేశామని తెలిపారు.ఇప్పటికే ఇరురాష్ట్రాలకు సంబంధించి తెలంగాణ ప్రాంతంలో 5,పల్నాడు,ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 5 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు.వీటితోపాటు రెండు రాష్ట్రాలతో కలిపి ఇంటిగ్రేట్స్ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు

మిగతా 7లో...



బాత్రూంలోనే లచ్చవ్వ నివాసం

- గృహలక్ష్మికి నోచుకోని అభాగ్యురాలు

నవతెలంగాణ- రాజాపేట

రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన భూపతి లచ్చవ్వ ఏండేండ్లకు పైగా బాత్రూంలోనే నివాసముంటుంది. తనకున్న ఇల్లు కూలిపోవడంతో కట్టుకునే స్థోమత లేకపోవడంతో గతంలో ఉపాధి పని చట్టం ద్వారా నిర్మించిన బాత్రూం తన నివాస గృహంగా మారిపోయింది. అదే బాత్రూంలో వండుకోవడం, అక్కడనే తినడం, పడుకోవడం లచ్చవ్వ కొనసాగిస్తున్నది. తన కొడుకు, కోడలు బతుకుదెరువు కోసం నిజామాబాద్‌కు వలస వెళ్లారు.

ఇటీవల ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం

మిగతా 7లో...



నేడు హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండకు సీఎం కేసీఆర్ రాక..

- ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ఏర్పాటు పూర్తి..
- బహిరంగ సభ విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే భాస్కర్ రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు మైదానంలో ఈనెల 31న మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై ప్రసంగించనున్నారు. బహిరంగ సభ జరగనున్న స్థలంలో ఏర్పాట్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

మిగతా 7లో...



ఎర్ర జెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- సీపీఐ(ఎం)లో పలువురు చేరిక

8లో...

మూడు పార్టీలనే నమ్మిన మునుగోడు ప్రజలు



- అత్యధిక సార్లు కాంగ్రెస్ కమ్యూనిస్టులు
- అనతి కాలం పాటు బీఆర్ఎస్

సీఎస్‌లో...

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వేముల



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడి శ్రీనివాస్ తండ్రి మేడి మల్లయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సోమవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట చిట్యాల పిఏసిఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసయ్య, ఓబిసి నాయకుడు జంపాల వెంకన్న, గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

దళితుల సమస్యలను మేనిఫెస్టోలల్లో చేర్చాలి



- **దళిత్ సమ్మిట్ రాష్ట్ర నేత నారి ఐలయ్య**
- **దళితుల్లో చైతన్యం ఓసం కోటి సంతకాల సేకరణ**

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

దళితుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలలో చేర్చాలని, భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని, అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సమాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ అని దళిత్ సమ్మిట్ రాష్ట్ర నేతలు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బోల్గూరి నరసింహ, ఊరు పక్క వెంకటయ్యలు, పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రం సుభాష్ విగ్రహం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అల్లి సుభాష్ యాదవ్, పందుల సైదులు గౌడ్, లోదంగి శ్రావణ్ కుమార్, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, పుచ్చకాయల నర్సిరెడ్డి, నలపరాజు సైదులు, భూతం అరుణ కుమారి, గోలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం

- కమ్యూనిస్టులు గెలిచే సీట్లు మాత్రమే అడగాలి
- ఎంపీ కోమటిరెడ్డి
- ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ సునామీలో బిఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నల్గొండ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ పట్టణంలోని 41వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా తెలంగాణ వస్తుందని అన్నారు. కొల్లాపూర్ లో ప్రియాంక గాంధీ పాల్గొనే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. కమ్యూనిస్టులు గెలిచే సీట్లనే అడగాలని,ఓడిపోయే సీట్లను అడిగితే మళ్లీ బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అన్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు నల్లగొండలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపీతో కలిసి కొద్దిసేపు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, సమద్, కవిత, ధనలక్ష్మి, కన్నారావు, సరస్వతి, వెంకట్రామిరెడ్డి, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-నకిరేకల్



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు చిలుకూరి లక్ష్మి నర్సయ్య, గంజి ఎల్లయ్య, పాపాని చంద్రయ్య, వనం నరేందర్, చిలుకూరి సుధాకర్, ముషం శ్రీనివాస్, రావిరాల దయాకర్ తో పాటు సుమారు 500 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కేసీఆర్ పథకాలకు పది సంవత్సరాల గ్యారంటీ అయిపోయిందన్నారు. నకిరేకల్ పట్టణంలో ఇండ్లు కూలగొట్టిన తప్ప అభివృద్ధి ఏమి చేయలేదని విమర్శించారు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండలంలోని చందుపట్ల, మండలపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కటిక చీకట్లు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ గౌడ్, షీప్ అండ్ గోట్ కార్పోరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్ ముదిరాజ్, గీత కార్మికుల కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవి కుమార్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మ శంభయ్య, ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు సహకరించినా.. గొంతు కోశారు



- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కౌన్సిలర్లకు తాను అన్ని రకాలుగా సహకరించినప్పటికీ ఎన్నిక సమయంలో గొంతు కోశారని, అయినా మీ స్పందన మీ అభిమానం చూస్తుంటే ఈ వార్డులో తనకు భారీ మెజార్టీ వస్తుందని, పార్టీ మారిన నాయకులకు మీ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.కోమటిరెడ్డి వార్డులో చేసిన ప్రచారంతో పోలిస్తే ప్రజల నుండి ఎన్నో రేట్లు తమ నాయకునికి ఆదరణ లబించిందని, బిఆరెస్ శ్రేణులు భావిస్తున్నాయని, స్థానిక కౌన్సిలర్ పార్టీ మార్పుపై ఉన్న వ్యతిరేకత ప్రజాధరణ రూపంలో తమకు లభించిందని అన్నారు. అనంతరం చాడ కిషన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అనుభవిస్తున్నారని రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని కారు గుర్తు మీద ఓటు వేసి మరోసారి కంచర్ల భూపాల్ రెడ్డి ని గెలిపించి నలగొండ అభివృద్ధికి దోహదపడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ యామా కవితా దయాకర్, కౌన్సిలర్ లు వట్టిపల్లి శ్రీనివాస్, గుర్రం ధనలక్ష్మి వెంకన్న, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, వార్డు ఇంచార్జ్ కొండూరు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య,11, వార్డు ఇంచార్జ్ కంకణాల వెంకట్ రెడ్డి, టౌన్ పార్టీ కార్యదర్శి,కాసం శేఖర్, చైతన్య, ఆయా వార్డుల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌పీఆర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



ఇటీవల జరిగిన ంా వ ా న ం జ న్ ఒలంపియాడ్ పరీక్షలలో ఎస్పిఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి కన్నయ్య గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన సిహెచ్ రామసాయి, సిహెచ్ శ్రీజ, జి ఖ్యాతి, పి రమ్యశ్రీ, ఎన్ కార్తీక్, ఎన్ లినిత చంద్ర, టి చైతన్య దీప్తి, టి అక్షయ్ కుమార్, పి ఋషిహసన్, సిహెచ్ వర్షిక, ఎండి మహేష్, జబీన్, డి శ్రీజ ఫైనల్ పరీక్షలకు అర్హత సాధించారని తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఏ కరుణాకర్ రెడ్డి, విజినరీ శ్రీపతి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

సాగర్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-త్రిపురారం



నాగార్జునసాగర్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, సాగర్ ఎన్నికల ఇన్చార్జిలు ఎమ్మెల్సీ కోటి రెడ్డి ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్‌లు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం త్రిపురారం మండలం పెద్ద దేవుల పల్లి, బాబు సాయిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పెద్ద దేవుల పల్లి కి ప్రచారం కోసం వచ్చిన వారికి పార్టీ కార్యకర్తలు, మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. నాగార్జున సాగర్ ఎన్నికల్లో నోముల భగత్ గెలవడం తప్పక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, బాబు సాయి పేట త్రి పురారం సర్పంచ్ శ్రవణ్, అనుముల. శ్రీనివాస్ రెడ్డి,బైరం కృష్ణ, గ్రామ వార్డు సభ్యులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి ఓటమి ఖాయం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్ని పార్టీలు మారినా ఈసారి మునుగోడు ప్రజలు ఆయనను ఓడ కొట్టడం ఖాయం అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. మునుగోడు ఉపఎన్నికల్లో బీజెపి నుండి పోటీ చేసి ఓడిపోతే రాజకీయ సన్యాసం పుచ్చుకుంటానని మాట తప్పారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరి మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతూ మరోసారి మునుగోడు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పండిన మునుగోడులో ఎగిరేది బీఆర్ఎస్ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.వారికి జెడ్పీటీసీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.చేరిన వారిలో మామిడి బొందయ్య, కడారి నాగేంద్ర,బొబ్బిలి వెంకన్న,లక్ష్మయ్య ఉన్నారు .

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | అక్టోబర్ 31,2023 | www.navatelangana.com

కలంచర్ల లింగయ్య ఆశయసాధనకు కృషి చేయాలి



●సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కలంచర్ల లింగయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం మండలపరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో నిర్వహించిన కలంచర్ల లింగయ్య సంతాపసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.చదువు లేనప్పటికీ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం, విధేయత కలిగి ఉన్నారన్నారు. ఎన్నోఆటుపోట్లు వచ్చినా కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేశారని తెలిపారు.చనిపోయేంతవరకు నీతిగా, నిజాయితీగా అంకిత భావంతో జీవించారని కలంచర్ల లింగయ్య బాటలో యువత ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తండ చంద్రయ్య, ఎరగాని వెంకన్న, గ్రామ నాయకులు ఎండి జహీరుద్దీన్, బెల్లంకొండ మాణిక్యం, మొరపాక సైదులు, ఎరగాని అంజయ్య, మామిడి లింగయ్య, ఎరగాని సైదులు, పిడమర్తి నరసయ్య, బండారు నాగయ్య, ఎరగాని లింగయ్య, బత్తిని రాములు, దేవరకొండ బిక్షం, పసుమతి యాదయ్య, మండల చంద్రయ్య, పిడమర్తి నర్సయ్య, తొట్ల లింగయ్య, గ్రామ ఎంపీటీసీ ఉప్పుల మల్లయ్య, ఉపసర్పంచ్ కలంచర్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

భరతనాట్యంలో ప్రపంచ రికార్డు సాధించిన తాటి మనోజ్ఞ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని తాటి మనోజ్ఞ భరతనాట్యంలో వరల్డ్ రికార్డు సాధించిందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తుమ్మ మర్రెడ్డి తెలిపారు. మా పాఠశాల విద్యార్థిని తాటి మనోజ్ఞ ఇంటర్నేషనల్ కర్ణాటక మ్యూజిక్ అండ్ డ్యాన్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ కనకదుర్గమ్మ దేవాలయ శాఖ సంయుక్తంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన భరతనాట్యం లైవ్ కాంటెస్ట్‌లో పోటీలలో పాల్గొని అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసినందుకు గాను 10 ప్రపంచ రికార్డులలో మనోజ్ఞ పేరు నమోదైందన్నారు.అనంతరం ఆయన మనోజ్ఞను అభినందించడంతో పాటు ప్రశంసాపత్రం అందజేశారు. అభినందించారు.చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని అందుకు తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు.మనోజ్ఞ ప్రపంచ రికార్డు సాధించి తమ పాఠశాలకు, తన పుట్టిన గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్‌ప్రిన్సిపాల్ కామినేని మారయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నామా ప్రవీణ్ అకాల మృతి

నవతెలంగాణ-సూర్యాపేట

భార్య పుట్టినరోజు నాడే భర్త గుండె పోటుతో మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుము కున్నాయి. పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పటేల్ రమేష్‌రెడ్డికి కుడి భుజం లాంటి నామ ప్రవీణ్(39)గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య అరుణ,ఇద్దరు అమ్మాయిలు వున్నారు.గత మున్సిపల్ ఎన్నికల్లో ఆయన సతీమణి అరుణను మున్సిపల్ కౌన్సిలర్ గా ప్రవీణ్ గెలిపించుకోవడం జరిగింది.కాగా సోమవారం తన భార్య 43 వ వార్డు కౌన్సిలర్ నామ అరుణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లోని తన నివాసంలో ప్రవీణ్ ఏర్పాట్లు చేసుకుంటు న్నాడు. అందులో భాగంగా సోషల్ మీడియాలో, ఫేస్ బుక్ లో తన భార్య అరుణ ఫొటోలు షేర్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఈ క్రమంలో ప్రవీణ్ కు



గుండెల్లో నొప్పి వస్తుండడంతో గ్యాస్ ప్రాబ్లమ్ గా భావించి టాబ్లెట్ వేసుకోగా నొప్పి తగ్గినట్టు గానే తగ్గి తిరిగి నొప్పి తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సమీపంలో ఉన్న కామినేని హాస్పిటల్ కు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ప్రవీణ్ గుండెపోటు తో మృతి చెందినట్టు చెప్పడంతో కుటుంబ సభ్యులు బోరుమన్నారు.కాగా ప్రవీణ్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డికి కుడి భుజంగా ఉంటూ కాంగ్రెస్‌లో చురుకుగా ఉండేవారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట టికెట్‌ను తమ అభిమాన నేత రమేష్‌రెడ్డికి కేటాయించాలంటూ ప్రవీణ్ తన టీమ్ తో ఢిల్లీకి వెళ్లి అగ్రనేతలను కలిసి విజ్ఞప్తి చేశాడు.కాగా అధిష్ఠానం రమేష్‌రెడ్డికి టికెట్ కేటాయింపు విషయంలో దోబూచులాడు తుండడంతో నాలుగు రోజుల నుంచి ప్రవీణ్ డిప్రెషన్‌లోకి వెళ్లినట్టు ఆయన మిత్రులు పేర్కొంటున్నారు. ఈ వార్త విన్న వెంటనే రమేష్ రెడ్డి హుటాహుటిన కామినేని హాస్పిటల్ కు చేరుకొని ప్రవీణ్ మృతదేహంపై పడి బోరున విలపించారు. ఆత్మీయుడుగా తన వెంట ఉంటూ క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్న ప్రవీణ్ లేని లోటు తీరనిదని రమేష్‌రెడ్డి గద్గద స్వరంతో పేర్కొన్నారు.ప్రవీణ్ పార్థివ దేహాన్ని సాయంత్రం సూర్యాపేటకు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులు, బంధువులు,మిత్రులు ప్రవీణ్ నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుటుంబ సభ్యుల రోధనలతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఎంసీపీఐయూ ఎమ్మెల్యే అభ్యర్థిని సైదమ్మను గెలిపించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

బీఎల్ఎఫ్ బలపరిచిన ఎంసీపీఐయూ ఎమ్మెల్యే అభ్యర్థిని వస్కుల సైదమ్మను గెలిపించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నల్లా సూర్యప్రకాష్,ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి కోరారు.సోమవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద జరిగిన ప్రదర్శన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో వరికుప్పుల వెంకన్న, ఎస్‌కె నజీర్,మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఆశీర్వాద బహిరంగ సభను జయప్రదం చేయాలి

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద మంగళవారం జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు.సోమవారం సభాస్థలం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు.తాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వందకు వంద శాతం నెరవేర్చాన్నారు.రూ. 4000 కోట్లతో నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానన్నారు.అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ వాళ్ళు కోర్టులలోకేసులు వేస్తున్నారని,అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజకీయ విమర్శలకు పరిమితమయ్యారని, తన హోదాను విమర్శలతో దిగజార్చుకుంటున్నారన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా తానురెండోసారిఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో ఎగిరేది బహుజనజెండానే

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేటలో ఎగిరేది బహుజన జెండానే అని బీఎస్పీ జిల్లా నాయకులు ఆవుల అంజయ్య యాదవ్ అన్నారు.మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్‌ను గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో రెడ్డి, రావుల పాలనకు చరమగీతం పాడి బహుజన బిడ్డను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండమీది బుచ్చిబాబు, నాయకులు నాగరాజు, మహేష్, కనకయ్య, మురళి, సంజీవ్, నాగయ్య కొండమీది చంటి, తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-కోదాడరూరల్

తాను తీసుకున్న రుణం తీర్చేందుకు చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాం సుందర్ సోమవారం తీర్పునిచ్చారు. కేసుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి.పట్టణానికి చెందిన గంటా సత్యనారాయణ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ తుమ్మలపల్లి భాస్కర్‌కు రూ.31.50 లక్షలు అప్పుగా ఇచ్చాడు.ఈ అప్పును తీర్చాలని సత్యనారాయణ కోరగా చెక్కును ఇచ్చాడు.కాగా ఆ చెక్కును మార్చుకునేందుకు సత్యనారాయణ ప్రయత్నించగా ఆ ఖాతాలో డబ్బు లేదని, చెక్కు చెల్లదని బ్యాంక్ అధికారులు నిర్ధారించారు.దీంతో సత్యనారాయణ కోదాడ కోర్టును ఆశ్రయించారు. ఈ సంఘటనపై ఇరు వైపుల వాదనలు విని, సాక్ష్యాధారాలను పరిశీలించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాం సుందర్ భాస్కర్ చెల్లని చెక్కు ఇచ్చినట్టు నిర్ధారించారు.దీంతో భాస్కర్‌కు ఏడాది జైలుశిక్షతో పాటు తీసుకున్న మొత్తానికి రెండు రెట్లు(రూ.63 లక్షలు) సత్యనారాయణకు చెల్లించాలని తీర్పు వెలువరించారు.కాగా సత్యనారాయణ తరపున సీనియర్ న్యాయవాది ఎస్.రాధాకృష్ణమూర్తి తన వాదనలు వినిపించారు.

మార్కెట్ యార్డుకు సెలవు

నవతెలంగాణ-తిరుమలగిరి

సోమవారం మార్కెట్ యార్డుకు అత్యధికంగా సరుకులు వచ్చినందున తేదీ:31-10-2023 అనగా మంగళవారం వ్యాపారస్తులు,కార్మికుల కోరిక మేరకు మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించడమైనదని మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీధర్ తెలిపారు.బుధవారం మార్కెట్‌యార్డులోకి సరుకులను అనుమతిస్తామన్నారు.

సుంకరి రమేశ్‌ను పరామర్శించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అనారోగ్యంతో హైదరాబాదులో యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకులు, పట్టణ 19వ వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణ భర్త, సుంకరి రమేష్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరామర్శించారు.సోమవారం సాయంత్రం యశోద ఆసుపత్రికి వెళ్లిన మంత్రి రమేష్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి మనోధైర్యమే అన్నిటికి సరైన చికిత్స అని చెప్పారు. రమేష్ త్వరలోనే పూర్తి ఆరోగ్య వంతుడిగా సూర్యాపేట కు వస్తారని ఆకాంక్షించారు. మంత్రి వెంట రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ ఉన్నారు.



నవతెలంగాణ

మూడు పార్టీలనే నమ్మిన మునుగోడు ప్రజలు



- అత్యధిక సార్లు కాంగ్రెస్ కమ్యూనిస్టులు
- అనతి కాలం పాటు బీఆర్ఎస్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మునుగోడు శాసనసభ నియోజక వర్గం1967లో ఏర్పడింది. నేటికీ 56 ఏండ్లు అయ్యింది. ఇప్పటికీ 13 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అత్యధిక పర్యాయాలు కాంగ్రెస్, కమ్యూనిస్టులే మునుగోడును పాలించారు. అతి తక్కువ కాలం పాటు బీఆర్ఎస్ అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పాల్వాయి గోవర్దన్ రెడ్డి1967,1972,1978, 1983,1999 ఐదు పర్యాయాలు గెలవగా 2018 కాంగ్రెస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపొందారు. సీపీఐ ఐదుసార్లు గెలవగా 1985,1989,1994ల్లో ఉజ్జిని నారాయణరావు, 2004లో పల్లా వెంకట్ రెడ్డి,2009లో ఉజ్జిని యాదగిరిరావు గెలుపొందారు.2014సాధారణ ఎన్నికల్లో ఎన్నికల్లో సీపీఐ మద్దతుతోను,2022 ఉప ఎన్నికల్లో సిపిఐ,సిపిఐ (ఎం) మద్దతు వల్ల బీఆర్ఎస్‌కు చెందిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు. ప్రస్తుతం జరగనున్న సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ , బీజేపీ ఒంటరిగా పోటీ చేయనున్నాయి. కాంగ్రెస్ వామపక్షాలు ఒక కూటమిగా పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.మునుగోడు నియోజకవర్గ చరిత్రను పరిశీలించినట్టయితే ఇప్పటివరకు గెలుపొందిన పార్టీ అభ్యర్థులు పోత్తుల వల్లనే అత్యధిక సార్లు గెలుపొందారు.కాంగ్రెస్ కు మాత్రమే ఒంటరిగా గెలుపొందిన చరిత్ర ఉంది.

.నియోజకవర్గంలో గెలుపొందిన అభ్యర్థులు

సం.	పేరు	పార్టీ	సమీప అభ్యర్థి	పార్టీ
2023	కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి	బీఆర్ఎస్	రాజగోపాల్ రెడ్డి	కాంగ్రెస్
2018	కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి	కాంగ్రెస్	కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి	బీఆర్ఎస్
2014	కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి	బీఆర్ఎస్	పల్లా వెంకట్ రెడ్డి	సీపీఐ
2009	ఉజ్జిని యాదగిరిరావు	సీపీఐ	పాల్వాయి గోవర్ధన్ రెడ్డి	కాంగ్రెస్
2004	పల్లా వెంకట్ రెడ్డి	సీపీఐ	చిలువేరు కాశీనాథ్	టీడీపీ
1999	పాల్వాయి గోవర్ధన్ రెడ్డి	కాంగ్రెస్	జిల్లా మార్కండేయులు	టీడీపీ
1994	ఉజ్జిని నారాయణరావు	సీపీఐ	పాల్వాయి గోవర్ధన్ రెడ్డి	కాంగ్రెస్
1989	ఉజ్జిని నారాయణరావు	సీపీఐ	మునగాల నారాయణరావు	కాంగ్రెస్
1985	ఉజ్జిని నారాయణరావు	సీపీఐ	పాల్వాయి గోవర్ధన్ రెడ్డి	కాంగ్రెస్
1983	పాల్వాయి గోవర్ధన్ రెడ్డి	కాంగ్రెస్	బొమ్మగాని ధర్మ బిక్షం	సీపీఐ
1978	పాల్వాయి గోవర్ధన్ రెడ్డి	కాంగ్రెస్	కే రామకృష్ణారెడ్డి	జనతా పార్టీ
1972	పాల్వాయి గోవర్ధన్ రెడ్డి	కాంగ్రెస్	ఉజ్జిని నారాయణరావు	సీపీఐ
1967	పాల్వాయి గోవర్ధన్ రెడ్డి	కాంగ్రెస్	ఉజ్జిని నారాయణరావు	సీపీఐ

నియోజకవర్గ ఓటర్ల వివరాలు

మండలం	పురుషులు.	స్త్రీలు	టీజీ	మొత్తం
నారాయణపురం.	19030	18695	0	37725
చౌటుప్పల్.	30882	30841	1	61724
మునుగోడు.	18321	18035	1	36357
చండూరు.	17157	17027	1	34185
మర్రిగూడెం.	14396	14555	0	28952
నాంపల్లి.	17135	17499	1	34635
గట్టుప్పల్.	7552	7344	1	24897
మొత్తం.	1,24,473	1,23,996	5	2,48,474

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి



రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తుంగతుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోని వివిధ మండలాల తహసీల్దారులకు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు పోలింగ్ కేంద్రాల నిర్వహణ మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ మేరకు పోలింగ్‌కేంద్రాలన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పాఠశాలలో విద్యుత్, మంచినీటి సౌకర్యం, బాత్రూములు, ర్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలింగ్‌కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.పోలింగ్ కేంద్రాలలో వసతులు సరిగా లేని కారణంగా చాలామంది ఎన్నికల విధులకు హాజరు కావడానికి సుముకుత సూచించడం లేదన్నారు.గ్రామాలలో మౌలిక వసతుల కల్పన పై పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులదే బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల అధికారి యాదగిరిరెడ్డి, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, తహసీల్దార్లు శ్రీనివాస్, రాంప్రసాద్, బ్రహ్మయ్య రమణారెడ్డి, శేషగిరిరావు, శ్రీనివాస్,తుంగతుర్తి డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఆయకట్టు రైతులకు క్షమాపణలు చెప్పాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో రైతులకు సాగునీరందించలేని బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలు రైతులకు క్షమాపణలు చెప్పాలని టీపీసీసీ మాజీ అధ్యక్షులు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల చేయకపోవడంతో పాటు విద్యుత్ సరఫరా సక్రమంగా అందక వేలాది ఎకరాల్లో వరి పంట ఎండిపోయిందన్నారు.రైతులు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడిన విషయాలు చాలా విడ్డూరంగా ఉన్నాయని తెలిపారు.50 ఏండ్ల కింద నిర్మాణం చేసిన నాగార్జునసాగర్ గురించి వక్రీకరణ చేయడం దారుణమన్నారు.సదరు ప్రాజెక్టు నుండి లక్షలాది ఎకరాలకు సాగునీరందించడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు.కానీ ఇటీవల నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాలు కట్టిన కొద్ది రోజుల్లోనే కృంగిపోతున్నాయని విమర్శించారు.రూ.లక్షల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టులు కట్టినా రైతులకు ఉపయోగంగా లేకపోవడం ఈ ప్రభుత్వంలోనే జరిగిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సోనియాగాంధీ ఇవ్వడం వల్లే వచ్చిందన్నారు.కానీ చాలా సందర్భాల్లో కేసీఆర్ కూడా ఈ మాట చెప్పారని తెలిపారు.నియోజకవర్గంలో 300 ఎకరాలు కబ్జా చేసి సంపాదించుకున్న ఎమ్మెల్యేకి మళ్లీ టికెట్ ఇచ్చి 600 ఎకరాలు సంపాదించుకోమని కేసీఆర్ చెప్పినట్టుగా ఉందన్నారు.నియోజకవర్గంలో 90 పూర్తైన ఇళ్లు ఇస్తానంటున్నారని కానీ 9 ఏండ్లలో ఇవ్వలేకపోయారని విమర్శించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకులు సామల శివారెడ్డి,ఈడుపుగంటి సుబ్బారావు, తన్నీరు మల్లికార్జున్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, జక్కుల మల్లయ్యయాదవ్, గల్లా వెంకటేశ్వర్లు, బచ్చలకూరిబాబు,కె. శ్రావణ్‌కుమార్. బాచిమంచి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసుకోవాలి

- ఎక్సైజ్ శాఖ మరింత చురుకుగా పని చేయాలి
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నవంబర్ 3నుండి శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వీ కర్ణన్ ఆదేశించారు. నామినేషన్ వేయుటకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని,నామినేషన్ వివరాలు ఎన్ కోర్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. సోమవారం ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ నామినేషన్ల సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, అనుమతులు,ఎక్స్పెండిచర్,ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ ఓ లతో సమీక్షిస్తూ నామినేషన్ల లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. అంతకుముందు ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ నామినేషన్ల సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, సువిధ,సి- విజిల్,ఎక్స్పెండిచర్ ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన తర్వాత సమర్పించే ఆఫీడవిట్లు, క్రిమినల్ యాంటిసిడెంట్స్ ఆస్తుల వివరాలను తప్పనిసరిగా ఈసీఐ వెబ్సైట్లో పొందుపరచాలని, కేవైసీ ఆప్ లో సైతం వీటిని ఉంచాలని చెప్పారు. ఈ సమావేశం లో స్పెషల్ కలెక్టర్ హరి సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,నకిరేకల్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్, నాగార్జున సాగర్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్,నల్గొండ,మిర్యాలగూడ, దేవరకొండ, చండూం (మునుగోడ్ నియోజకవర్గం) అర్డిఓలు, రిటర్నింగ్ అధికారులు, రవి, చెన్నయ్య, శ్రీ రాములు, దామోదర రావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల కోసం రైతుల ఎదురుచూపు



- కొనుగోలు ప్రారంభం కాక అవస్థలు పడుతున్న రైతులు
- ఫోటోలకే పరిమితమైన కొనుగోలుకేంద్రాలు

నవతెలంగాణ-చివ్వెంల

వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పండించిన పంట అమ్మకపోవడంతో రైతులు నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పుతున్నప్పటికీ మండలంలో ఇప్పటివరకు ఒక ధాన్యం బస్తా కూడా కొనుగోలు చేసిన పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.మండలంలో హడావిడిగా ఐదు గ్రామాల్లో పీఏసీఎస్‌కేంద్రాలు,15 గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఇప్పటివరకు సుమారు 200 మంది 2500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకేంద్రాలకు వచ్చింది.కొనుగోళ్ళలో అలసత్వం ప్రదర్శిస్తుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.ఎన్నికల హడావిడిలో అధికారులు ధాన్యం కొనుగోలు విషయంలో అంటి ముట్టినట్లుగా వ్యవహరిస్తుండడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు.ఐకేపీకేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు,రైతుసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఫ్లెక్సీలకే, పరిమితం అయ్యాయని ధాన్యం కొనుగోలు చేయడం లేదని పేర్కొంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ధాన్యం రాశుల వద్ద ఫొటోలు దిగి వెళ్లిపోయారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయం కావడంతో, ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనుగోలు చేస్తారో లేదో అని ఆందోళనలోఉన్నారు.మండలంలోని అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కొనుగోలు వెంటనే ప్రారంభించాలి
వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు



ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలి.కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు రైతుల అకౌంట్‌లో సకాలంలో జమ అయ్యే విధంగా చూడాలి.

కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తాం
ఏపీఎం రాంబాబు



మండలంలో మహిళాసంఘాల ద్వారా 17 ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేశాం.ప్రభుత్వం మిల్లులో కేటాయింపు జరిగిన వెంటనే కొనుగోలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటాం.

పార్టీటిక్కెట్‌లు అమ్ముకునే రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్ముతాడు



- ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బబీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే శాసనసభ సీట్లను అమ్ముకున్న పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తాడని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండలకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో నిన్న జరిగిన కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభనువిజయవంతం చేసిన పార్టీ నాయకులకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కర్ణాటక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక రాష్ట్రంలోని రైతులకు 5 గంటల కరెంటు ఇస్తున్నామని స్వయంగా ఆయన్ని చెప్పారని, కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే రైతులకు కరెంటు కష్టాలుతప్పవని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లబొల్లా మాటలతో ప్రజలను మభ్య పెట్టేందుకుప్రయత్నిస్తున్నారని ఇదిప్రజలుగమనించాలన్నారు. బీఆర్ఎస్‌పార్టీకారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు బీసు చందర్ గౌడ్ నాయకులుదూదిపాలరవీందర్రెడ్డి, పూర్ణచంద్రరాజు, యాసఇంద్రారెడ్డి,భాషబోయినఉప్పలయ్య, కోరేభిక్షపతి, పంజాల వెంకటేష్, లాగ్గాని రమేష్,దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,కొడిమాలయాదగిరి, యాసకవిత, కోలసత్తయ్య, బూడిదరాములుగౌడ్,కోరేవెంకన్న, నాగులరాజు,ఎలెందర్, అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడైన సామేల్‌కు కాంగ్రెస్ టికెట్ ఇస్తే గెలుపు ఖాయం

- 22 ఏండ్లుగా నియోజకవర్గ ప్రజల మధ్యే

నవతెలంగాణ-నూతనకల్



తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరూ స్థానిక నాయకుడు 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలు తిరిగి ప్రజలను ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసే ప్రతి ఉద్యమంలో పాల్గొనేలా చేశారు మందులసామేల్.అనునిత్యం నియోజకవర్గంలో ప్రజల మధ్యే ఉండి వారి కష్టసుఖాల్లో పాల్గొని మమేకమై పోరాడారు.14 ఏండ్లు పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అతని పోరాట చరిత్రను, నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసిన తీరును గుర్తించి రెండు పర్యాయాలు రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మెన్ పదవి ఇచ్చారు.చైర్మెన్‌గా వేల మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మించి ప్రజల మన్ననలు పొందారు.ఈయనకు తుంగతుర్తి నుండి కాంగ్రెస్ టికెట్ కేటాయిస్తే గెలుపొందడం ఖాయమని ఈ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు.నియోజకవర్గంలో సుమారు 50 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉండడం,బీఆర్ఎస్ అసమ్మతి, కాంగ్రెస్‌కు ఓటుబ్యాంకు ఉండడంతో గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే మాదిగ సామాజిక వర్గ ప్రజలను పట్టించుకోకపోవడంతో పాటు ప్రభుత్వ పథకాల ఎంపికలో కూడా ఈ సామాజిక వర్గం పట్ల వివక్ష చూపడం గమనార్హం.నాటి ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసి వారి పోరాటాన్ని గుర్తించకపోవడంతో అసమ్మతిగా ఉన్న సీనియర్ నాయకులు ప్రారంభం నుంచి ఉద్యమం సంబంధంతోనే సామేల్ గెలుపు కోసం కృషి చేస్తారని భావిస్తున్నారు.

అనిల్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : కీర్తిరెడ్డి



నవతెలంగాణ- భువనగిరి

కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కూతురు కుంభం కీర్తి రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని 27, 28 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి కాంగ్రెస్ సాగానే ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని ఇచ్చారు. భువనగిరి కోట పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హామీ ఇచ్చారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్ సలావుద్దీన్ గుర్రం శీను కూర వెంకటేష్ సోమయ్య తాడూరు నరసింహ ఠాగూర్ ప్రకాష్ సిరాజ్ కుమార్ పాల్గొన్నారు.

నల్లగొండ గడ్డపై నీలి జెండాను ఎగరవేస్తం

- బీసీలకు న్యాయం చేసే పార్టీ బీఎస్పీ మాత్రమే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాన్యవార్ కాన్సిరాం సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్న బీఎస్పీ ఆధ్వర్యంలో నల్లగొండ గడ్డపై నీలి జెండాను ఎగురవేస్తామని బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ముదిరాజు మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకబోయిన రమణ ముదిరాజ్ పేర్కొన్నారు. బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గం అధ్యక్షులు పెరిక అభిలష్ ఆధ్వర్యంలో రమణ ముదిరాజ్ సోమవారం బీఎస్పీ పార్టీలో చేరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నలగొండ జిల్లా ఇన్చార్జీలు పంబాల అనిల్ కుమార్, ఆదిమల్ల గోవర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్సిరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒంటెపాక యాదగిరి, మైనార్టీ నాయకులు షేక్ చాంద్ పాష, జిల్లా ఈసీ మెంబర్ గార మారయ్య, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి చింత శివరామకృష్ణ, అంకేపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సూరారం రాంప్రసాద్, మండల అధ్యక్షులు బొజ్జ నరసింహ, కొండా నరేందర్, లింగస్వామి, భాను ప్రసాద్, అభినవ్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ క్రమశిక్షణ కలిగిన పార్టీ

- కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు
- మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని బీక్యాతండా, రామలక్ష్మీపురం ఎర్రవరం, గణపవరం గ్రామాలలో పర్యటించి మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకుల వలన ప్రతి ఒక్కరూ అనేక అవమానాలు పడ్డారన్నారు.ఎదురు మాట్లాడిన వారిపై కేసులు పెట్టి అనేక ఇబ్బందులు గురి చేసేవారని తెలిపారు.ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీక్యాతండాలో గ్రామ శాఖ అధ్యక్షులు నాన్‌రాజ్‌నాయక్ ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి.అదేవిధంగా పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో నిర్వహించిన సమావేశంలో కూచిపూడి గ్రామానికి చెందిన నాయకులు జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, మాజీ ఎంపీటీసీ శెట్టి రమాదేవి విజయ భాస్కర్‌రావు, చాప తిరుపతయ్య, శెట్టి పూర్ణచంద్రరావు, చేతల రామకృష్ణ, సన్నిధానం రమణ, శెట్టి నాంచారయ్యతో పాటు 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పద్మావతిరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.రామలక్ష్మీపురం గ్రామంలో గ్రామసర్పంచ్ వీరేపల్లి వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె ప్రసంగించారు.అనంతరం కొంతమంది నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.అదేవిధంగా గణపవరం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లిచందర్‌రావు, ఎర్నేని వెంకటరత్నంబాబు, పార సీతయ్య, పాండురంగారావు, గరినే కోటేశ్వరరావు, మండలఅధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు, రేపూరి వెంకటాచారి, ఎంపీటీసీ హిమబిందు సుమన్‌రెడ్డి, లిక్కి వెంకటయ్య, లక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షులు లతీఫ్, కుక్కడపు నాగరాజు పాల్గొన్నారు.



మాయ మాటలు నమ్మి మోసపోకండి

- ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ:కాంగ్రెస్ బీజేపీ వాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని దేవరకొండ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం జటవత్ తండాకు చెందిన కాంగ్రెస్ నుంచి 50మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,ఎంపీటీసీ బాధ్య నాయక్, ఎరుకలి యాదయ్య పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ మాటలు ప్రజలు నమ్మరు

- కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య

ఆలేరుటౌన్ : గత ఎన్నికల్లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ మాయ మాటలు విని ప్రజలు మోసపోయారని, ప్రజలు ఇప్పుడు ముఖ్య మంత్రి మాటలు నమ్మరని కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు.సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం మండలంలోని కందిగడ్డ తండ నుండి ప్రారంభించారు. కంది గడ్డ తండా, గుండ్లగూడం, శివాలల్ తండా,పటేల్ గూడెం, శ్రీనివాసపురం, రాజనగరం,బైరాం నగర్,కొలనుపాక గ్రామాల వరకు నిర్వహించారు..ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు.అనంతరం బొమ్మాలరామరం మండలం యావపూర్ నుండి,ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి ముదిరాజ్ సంఘం సభ్యులు,ఆలేరు పట్టణం నుండి,శ్రీనివాస్ పూర్ గ్రామం నుండి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆలేరు నియోజకవర్గంలో కొత్త రోడ్లు దేవుడెరుగు, కనీసం పాడైన రోడ్లకు మరమత్తులు చేసే దిక్కు లేదన్నారు.ఉద్యమకారులను పక్కకు నెట్టి డబ్బు ఉన్నోళ్లను పక్కన కూర్చోబెట్టుకుని ఎమ్మెల్యే సునీత నీచ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు .ఈ సారి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కూరెల్ల, లింగరాజు పల్లి, తిమ్మాపురం రాయిపల్లి సింగారం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్‌అండాలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులకు ధాన్యం తక్కువ ధరకు అమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, బి గ్రేడ్ ధాన్యానికి 2183 ధర పొందాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి ఏ ఈ ఓ లు క్రాంతి, సరిత, మనీషా, కిరణ్ రెడ్డి సిబ్బంది భిక్షపతి,నరేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్,బీజేపీలను ఓడించండి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్,బిజెపి పార్టీల అభ్యర్థులను ఓడించి లౌకిక పార్టీల అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి కోరారు.సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో దొంతగాని పెద్దులుఅధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రం లో అవకాశవాద వైఖరితో పని చేస్తూ ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా కొత్త హామీలతో ప్రజల ముందుకు వస్తున్న బీఆర్ఎస్ పార్టీనీ ఓడించాలన్నారు. నీళ్లు,నిధులు,నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ బిజెపితో ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అనే విధంగా వ్యవహరిస్తుందన్నారు. రూ.18 వేల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 6లక్షల కోట్లతో అప్పుల కుప్పగా మార్చిందన్నారు.దళిత బంధు,గృహలక్ష్మి పథకాలను బీఅర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారన్నారు. మునుగోడు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కమ్యూనిస్టులతో స్నేహమంటూనే ప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.కండువాలు మార్చే పద్ధతికి స్వస్తి చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి,మండల కమిటీ సభ్యులు పిట్ట రాములు,జనిగల నర్సింహా,చింతకాయల నర్సింహా,సుర్వి క్రిష్ణ, ఉప్పల పెల్లి బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



మండలంలోని పెద్దగూడెం గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ ,మాజీ పీఏసీఎస్ ఛైర్మెన్ మాజీ సింగిల్ విండో ఫకీరు మల్లారెడ్డి, తదితరులు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. వారికి కండువా కంప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దయాకర్ రెడ్డి, నర్సిరెడ్డి, కందాడి యాదిరెడ్డి, గట్టు రామిరెడ్డి, ఫకీరు మధుసూదన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కందగట్ల నరసింహారెడ్డి, ఏలూరు బాల్ రెడ్డి, మన్నె వెంకటరెడ్డి, మనే జంగారెడ్డి జగత్ పల్లి గ్రామానికి చెందిన పకీరు మల్లారెడ్డి రైతు సమన్వయ సమితి కన్వీనర్ , ఇంద్రియాల గ్రామానికి (30) యువకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహ రెడ్డి, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ మోహన్ రెడ్డి , మండల నాయకులు రాఘవరెడ్డి ,భూపాల్ రెడ్డి ,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -వలిగొండ



మండల కేంద్రంలోని స్థానిక బేడ బుడగ జంగాల కాలనీలోని 30 మంది కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే ఆధ్వర్యంలోబీఆర్ఎస్‌లో సోమవారం చేరినట్టు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు లింగస్వామి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మూడోసారి గెలిపించాలని ఇంటింటికి ప్రచారంతోపాటు షాప్ టు షాప్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ పాలుచం రమేష్ నాయకులు గంగాధర్ రాములు ఐటిపాముల రవీంద్ర సత్యనారాయణ కళ్లెం మారయ్య వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక శివ గణేష్ ఫంక్షన్ హాల్ లో సోమవారంవెంకటాపురం ముద్దాపురం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నుండి 50 మంది బీఆర్ఎస్‌లో ఎంపీటీసీ సా మరాంరెడ్డి వెంకటాపురం సర్పంచ్ కొత్త నరసింహ ఆధ్వర్యంలో పైళ్ల శేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణారెడ్డి వీరిని గులాబీ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుముల నర్సిరెడ్డి వార్డు సభ్యులు జాల ఉశయ్య లోడంగి రవి నాయ కులు కాడిగళ్ల శంక రయ్య కంబాల వెంకటేశం జక్కల నరసింహ జక్కాల మహేష్ కర్ణ కంటి కృష్ణ జక్కాల మధు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జెట్టి నరేష్ మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న ఎలగందుల రవీందర్ పద్మయ్య నాగయ్య పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేష్



భువనగిరిరూరల్ :భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన 4వ వార్డ్ మెంబర్ యువజన నాయకులు ఏడుమేకల మహేష్ యాదవ్ కీ భువనగిరి మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నియమాక పత్రం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు అవైస్ చిస్తీ లు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. నియామక పత్రం అందజేసిన వారిలో పార్లమెంట్ ఇన్‌చార్జ్ జ్యోతీష్ ,అసేంబ్లి ఇన్‌చార్జ్ వెలిమినేటి సురేష్ అసేంబ్లీ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరి రాజు ఉన్నారు.

కుంభంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవ తెలంగాణ- భూదాన్ పోచంపల్లి

మరోసారి మోసం చేసే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మునిసిపాలిటీ లోని 11వ వార్డులో కే కే వీధి ప్రగతి నగర్ లో యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత లవకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ లను ప్రజలకు వివరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్, ప్రధాన కార్యదర్శి జినుకల జయసూర్య ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి వెంకటేశ్ ,మండల ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్ ,పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'గడపగడపకు బీఆర్ఎస్ పథకాలు శ్రీరామరక్ష'

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఆలేరు నియోజకవర్గంలో ఏ గడపకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు మాకు చేరాయని తప్పకుండా పేద ప్రజలు న్యాయం చేసే వారికి అండగా ఉండే ప్రభుత్వానికి ఓటు వేసి మరో మారు కెసిఆర్ అధికారంలోకి వస్తారని ప్రజలు అంటున్నారని చౌదర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కట్ల ఈశ్వర్ యాదవ్ అన్నారు.సోమవారం నవ తెలంగాణ తో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలనకు మోసపూరితమైన హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేస్తున్నారని, కర్ణాటక ఎన్నికల్లో అమలు కాని హామీలను ప్రకటించి ఆ రాష్ట్రంలోని ప్రజలను హరిగోస పెడుతున్నారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అలాంటి ప్రలోభాలకు గురిచేసి ప్రజలను మళ్లీ వెనకబాటుకు గురి చేసే విధంగా దొంగ హామీలు పథకాలు ప్రజల్లోకి వచ్చారని మండిపడ్డారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, మూడోసారి గొంగడి సునీత మహేందర్ రెడ్డిని మంత్రిగా చేయాలని అన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకోసం పోరాటం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



రెవెన్యూ డివిజన్ సాధన కొరకు ఉద్యమం ఉధృతం చేస్తామని ,ఆలేర్ రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునురి వీరేశం , కో కన్వీనర్ మొరిగాడి చంద్రశేఖర్ అన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనెలల తరబడి పోరాడుతున్న టువంటి ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులను స్థానిక ఎమ్మెల్యే ,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రోద్భలంతో, ఆలేరు పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్నిఖండిస్తున్నామన్నారు.ఆలేరు లో కెసిఆర్ మాట్లాడుతూ ఆలేరు ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని సభా ముఖంగా ప్రకటన చేయలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ పోరాటం సభ్యులు కె. ఆడవయ్యా సముద్రాల.సత్యం, ఎండి. సలీం, కే.ఉప్పలయ్య, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం లోని పలు సూపర్ మార్కెట్స్ పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం .సుమన్ కళ్యాణ్ పర్య వేక్షణలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.సూపర్ మార్కెట్లలో అమ్ముతున్న తినదగు ఆహారపదార్థాలకు సంబందించిన పదార్థాలను పరిశీలించారు. వాటి నాణ్యతలను పరిశీలించి నాణ్యమైన శుభ్రమైన ఆహారపదార్థాలను మాత్రమే ప్రజలకు అందించాలని తేది అయిపోయిన వాటిని నాణ్యత లేని వాటిని అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.వారి వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. సేకరించిన ఆహర శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సీఎం సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-దేవరకొండ

సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. నేడు దేవరకొండ పట్టణంలోని ముదిగొండ రోడ్డు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి సుమారు 80 వేల మంది సభకు హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల అంజనేయులు, నీల రవి కుమార్, విరమోని అంజి గౌడ్, మహమ్మద్ రైస్, పొన్నబోయిన సైదులు,ముడవత్ జయప్రకాష్ నారాయణ,రాజియా సుల్తానా,ఉప్పల శ్రీనివాస్,చిత్రం ప్రదీప్, తౌఫిక్ ఖాద్రి, ఇలియస్, చెన్నయ్య, పల్లెపు అశోక్, బాబా, సత్తార్, ఇలియస్ పటేల్, జయలక్ష్మి, జనీబాబా, చిత్రం ఏసోబు, నల్లగసు సత్యనారాయణ, జింకల లింగయ్య, బాబా, నజీర్, మైబెల్లీ, చారి పాల్గొన్నారు.

కోర్టు నిర్మాణ పనులను సమీక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా నిర్మస్తున్న కోర్టు హాల్స్ లలో పనుల ప్రగతి, మౌలిక సౌకర్యాల కల్పనపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు తో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సమీక్షించారు. సోమవారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు నూతన భవనంలో పూర్తి అయిన వివరాలను, పెండింగ్ పనుల వివరాల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా కోర్టు హాల్స్ సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇతర మౌలిక సౌకర్యాలు కల్పన లో భాగంగా ర్యాంప్ వేయాల్సి ఉందన్నారు. ఫైర్ సేఫ్టీ పనులు చేయాల్సి ఉందని తెలిపారు. డిజిటలైజేషన్ రూమ్స్ కు ఇంటర్నెట్ కనెక్షన్స్ ఇవ్వాల్సి ఉందన్నారు. అదే విధంగా కొత్త ట్రాన్స్ఫార్మర్ను ఆర్డర్ చేశామని అది రాగానే ఎలక్ట్రిసిటీ పనులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. ఇంకా కోర్టు హాల్సులలో క్యాబిన్లను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. అదే విధంగా సిసి రోడ్, డూమ్, సోలార్ ప్యానల్స్ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నూతన కోర్టు భవనాన్ని, పార్కు



స్థలం పరిశీలించి తగు సూచనలు చేశారు. అదేవిధంగా కోర్టు మెయిన్ గేటును విస్తరించి నూతన బోర్డ్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.తొలుత జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి,జైలు సూపరింటెండెంట్ దేవ్లా, డిసిఅర్బి, డిఎస్పి సైదాలు పెండింగ్, ట్రయల్ కేసుల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ నరేందర్, డిఈ బేగ్, ఏఈ శృతి, రెడ్కో డిఎం పాండురంగారావు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు



ప్రారంభించిన అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వానాకాలం 2023-24 వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను సోమవారం అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయంలో, గన్ని బ్యాగుల కొరత, రవాణా అన్లోడింగ్, తరుగు, చెల్లింపు, కొనుగోళ్లపై ఎటువంటి సమస్య ఉన్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9963407064 కు సమాచారం తెలిపితే సమస్య ను నోట్ చేసుకొని సంబంధిత అధికారి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి ఆర్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీఎంసీల సందర్శన..

రాష్ట్ర శాసన సభ ఎన్నికలను నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, (ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసిఎంసీ)ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సమాచార పౌర సంబంధాల శాఖ ఏడి పి.శ్రీనివాస్, ఎం సి ఎం సి కమిటీ సభ్యులు సీనియర్ శేషా చార్యులు, శిక్షణా నోడల్ అధికారి రాజ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూతనందించాలి

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో తీర్మానం

నవతెలంగాణ-నకిరేకల్



తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం చేయూతనందించేందుకు నాటి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని 1982-83 పూర్వ విద్యార్థులు ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థుల వేదిక నోములను ఏర్పాటు చేసి పాఠశాలకు కావలసిన భౌతిక వనరులు కల్పించాలని, పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 2024 జనవరి 26 నుండి ప్రోత్సాహకాలు అందించాలని, ఎన్రోల్మెంట్ డ్రాప్స్ పై ఉపాధ్యాయులు చేసే ప్రయత్నాలకు చేయూతనందించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు ముసుకు కృష్ణారెడ్డి, కందగట్ల వెంకటయ్య, చిక్కు చంద్రమౌళి, దొంత సుగుణ, కే పుల్లారెడ్డి, కే నారాయణ, పూర్వ విద్యార్థులు పి లోకనాథం, ఎం సంపత్ రెడ్డి, ఎం వెంకటరెడ్డి, సురేష్ రెడ్డి, నర్సిరెడ్డి, గీత, అరుణ, పద్మ ఏ సైదులు, ఎస్కే లతీఫ్, వీర్లపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండకు సీఎం కేసీఆర్ రాక..

మొదటిపేజీ తరువాయి..

నల్లమోతు భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ తీరునగరు భార్గవ్,ఎన్ బి.ఆర్ చైర్మన్ బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ తో కలిసి సోమవారం పరిశీలించారు. సభ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వారు పేర్కొన్నారు. బహిరంగ సభ జరిగే ప్రదేశంలో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా భారీ ఏర్పాటుచేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణ, మిర్యాలగూడ రూరల్, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడుగుల పల్లి మండలాల అన్ని గ్రామాల నుంచి 70 వేలకు పైగా పార్టీ శ్రేణులు ప్రజలు స్వచ్ఛందంగా సభకు హాజరు కానున్నారని నాయకులు పేర్కొన్నారు. బహిరంగ సభకు వచ్చే దారులలో సభ జరిగే ప్రదేశం వద్ద ఎటు చూసినా గులాబీ దళపతి కటౌట్లు ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన కూడళ్ళు వద్ద, రాజీవ్ చౌక్ నుంచి ఆర్టీసీ బస్టాండ్, శకుంతల టాకీస్, హనుమాన్ పేట ఫ్లైఓవర్ వద్ద వరకు గులాబీ ఫ్లెక్సీలు కటౌట్లతో ఏర్పాటు చేయడంతో మిర్యాలగూడ ప్రాంతం గులాబీమయంగా మారింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 31 మంగళవారం మధ్యాహ్నం గంటలకు జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. 2014 నుండి 2023 వరకు నియోజకవర్గంలో 2959 కోట్ల 74 లక్ష రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు,2526 కోట్ల 22 లక్షల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి కొనసాగించేందుకు మరోసారి ఆశీర్వదించాలని భాస్కర్ రావు కోరారు.

ఎన్నికలు సవ్యంగా జరిగే విధంగా సమన్వయంతో పని చేయాలి

మొదటిపేజీ తరువాయి..

చేస్తామన్నారు.ఇరు రాష్ట్రాలలో సంబంధాలు ఉన్న వ్యక్తుల బ్యాంకు లావాదేవీలపై బ్యాంక్ అధికారులతో నిఘా పెడతామన్నారు.ఫ్లయింగ్‌స్క్వాడ్స్, జీఎస్టీ, ఎస్జీఎస్టీ, వీడియోగ్రాఫర్లు టీంలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.అనుమానం కలిగించే అక్రమ డబ్బు, మద్యం,బంగారం ఇతర వాటిని వెంటనే సీజ్ చేయాలన్నారు.ఎన్నికలు పూర్తి అయ్యేవరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలన్నారు. పోలీసులు పల్లెనిద్ర వంటి కార్యక్రమాలు చేపడతామని సూర్యాపేట ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.వాడపల్లి, మట్టపల్లి, రామాపురంలో గట్టినిఘా పెట్టామన్నారు.ఈసమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సతీష్‌కుమార్, ఎక్సైజ్ సూపర్డెంట్ అనిత,అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,ఇతర జిల్లాల డీఎస్పీలు,సీఐలు, ఆర్డీఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

బాత్రూంలోనే లచ్చవ్వ నివాసం

మొదటిపేజీ తరువాయి..

వల్ల ఇంటి నిర్మాణం జరుగుతుందని ఆశతో లచ్చవ్వ కోడలు పద్మ దరఖాస్తు చేసుకుంది. బూరుగుపల్లి గ్రామంలో 30 కి పైగా దరఖాస్తు చేసుకోగా నాలుగు యూనిట్లు మంజూరుయ్యాయి. మొట్టమొదటి మంజూరు తనకే ఉంటుందని భావించిన లచ్చవ్వ కుటుంబం ఒక్కసారిగా నిర్ఘంత పోయారు. అనర్హులకు గృహలక్ష్మి పథకం అందజేసి అభాసపాలు చేశారని పలువురు విమర్శిస్తున్నారు. లచ్చవ్వ జీవితం, జీవిస్తున్న పరిస్థితులను చూసిన ప్రతి ఒక్కరూ చలించిపోయినప్పటికీ గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులకు మాత్రం కనీస స్పందన కరువైంది. ఇప్పటికైనా లచ్చవ్వ కుటుంబాన్ని ఆదుకొని ఇంటి నిర్మాణంలో ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములై నిజాయితీని చాటుకోవాలని యువత హెచ్చరిస్తుంది.

నోటాకు.. ఓట్లు

మొదటిపేజీ తరువాయి..

నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే... 2014 నుంచి అమలులోకి వచ్చిన నోటాకు ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న 12 నియోజకవర్గాలలో పోలైన ఓట్లు కేవలం 0.2 నుంచి 0.4 శాతమే. 2018 ఎన్నికల్లో 0.5 నుంచి 0.8% వరకు ఓట్లు వచ్చాయి. అంటే 2014 కంటే 2018లో రెట్టింపులు 10 ఓట్లు వచ్చాయి. 2023 ఎన్నికల్లో నోటా కు రెట్టింపు ఓట్లు వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఒకవేళ అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే దాని తర్వాత స్థానంలో నిలిచిన వారు గెలిచినట్లు ప్రకటించే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నారు.

పలు దేశాల్లో అమలు... తిరుపతి వ్యాప్తంగా ఇప్పటికే మన దేశాలు నోటాను అమలు చేస్తున్నాయి.మన పొరుగున ఉన్న బంగ్లాదేశ్ 2018 నుంచి 10 అమలు చేస్తుండగా పాకిస్తాన్ 2013 నుంచి నోటా ను అమలు చేస్తుంది. కొలంబియా, స్పెయిన్, బ్రెజిల్, గీస్, ఫిన్లాండ్, స్వీడన్, ఉక్రెయిన్, చీలి వంటి దేశాలు ఓట్ ఆఫ్ రిజెక్ట్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. బెల్జియం, ఫ్రాన్స్, యుఎస్ఏ లో ఈవీఎంల మీద నోటాను అమలు చేస్తున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-దామరచర్ల

మండలం లోని కొండ్రపోలు గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు. పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సోమవారం బిఆర్ఎస్‌లో చేరిన వారికి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, బిఆర్ఎస్ నాయకులు కొడాలి ప్రభాకర్ రావు, పరంగి సురేష్ పాల్గొన్నారు.

నూతన మండలాభివృద్ధికి కృషిచేయని..

బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పండి



● సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-మోటకొండూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన మండలం మోటకొండూరును బీఆర్ ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు.సోమవారం మండలకేంద్రంలో కొల్లూరు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. మండలం ఏర్పాటు తొమ్మిదేండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలకు పక్క బిల్డింగులు లేకపోవడం అదేవిధంగా గ్రామాలకు లింకులు రోడ్లను అభివృద్ధి చేయకపోవడం. సరైన బస్సు సౌకర్యం కల్పించకపోవడం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనన్నారు. కూతవేటు దూరంలో యాదగిరిగుట్ట దేవస్థానము అదేవిధంగా నియోజకవర్గ కేంద్రం ఆలేరు కూడా అతి సమీపంలో ఉన్న ఇట్టి మోటకొండూరు మండల అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. వారికి రానున్న ఎన్నికల్లో మోటకొండూరు మండల ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరమున్నదన్నారు. దేశంలో మతతత్వం రాజకీయాలను పెంచి పోషిస్తూ కార్మిక వర్గాన్ని, పేద ప్రజలను అణచివేస్తూ ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తున్నబీజేపీకి కూడా ఈ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో నిరుపేదలైన ఎస్టీ కులస్తులకు ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేదన్నారు.ఎన్నికల సమయంలో డబ్బులు కుమ్మరించి ప్రజలను మత్తులో నుంచి ఓట్లను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారు. చైతన్యవంతమైన మూటకొండూరు ప్రజలు వాటిని తిప్పి కొట్టి వారికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం గారు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బొలగానీ జయరాములు ,మండల కమిటీ సభ్యులు భోగా రమేష్ చిన్న బత్తిని రోమన్ బైరపాక సర్వయ్యా.తుమ్మల మల్లేశం బందెల పోశయ్య, దూడల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పిల్లలమర్రి రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 832 లో ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం పిల్లలమర్రి గ్రామ దళితులతో కలిసి



ఆ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటొరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలమర్రి గ్రామంలో200 మంది సర్వే నెంబర్ 832లో గుడిసెలు వేసుకున్నారన్నారు.ఆభూమి మీద కన్నేసిన కొంత మంది గుడిసెలను తగులబెట్టారని తెలిపారు.గతంలో వారు ప్రభుత్వభూమిని దొడ్డిదారిన పట్టా పొంది ఆ భూమి ఖమ్మం,సూర్యాపేట జాతీయ రహదారి భూసేకరణలో ప్రభుత్వం తీసుకుంటే దానికి పరిహారమూ పొందారన్నారు.ప్రస్తుతం చట్టంలో ఉన్న లొసుగుల ఆధారంగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మళ్ళీ ఏ1.18 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేపించుకోవాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు.రోజు రోజుకు పెరుగుతున్న జనాభా ప్రకారం ఒక్కో ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివాసిస్తున్నాయని తెలిపారు.ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేదల జీవితాలను దృష్టిలో పెట్టుకొని అక్రమార్కుల నుండిభూమిని కాపాడి పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి, పిల్లల మర్రి శాఖా కార్యదర్శి తీగల లింగయ్య,దళితులు పోకల రవికిరణ్,చెరుకుపల్లి బొందమ్మ, పోకల లక్ష్మీ, చేరుకుపల్లి మరియమ్మ, లంజపల్లి దేవమ్మ,మిద్దె రాములమ్మ, చింతకింది సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశమును రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో 19, 20 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుణగంటి రాజు, గంగాధర పద్మ తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీ మునుగోడు టికెట్ శంకరాచారికి ఇవ్వొద్దని..

బీఎస్పీ కార్యాలయంలో గొడవ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడు ఎమ్మెల్యే టికెట్ ఆందోజు శంకరాచారికి ఇవ్వవద్దని బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ధనుంజయ నేత వర్గీయులు సోమవారం ఆందోళన చేశారు. మునుగోడు ఉపఎన్నికల్లో ఆందోజు శంకరాచారి బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. అప్పట్లో అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి



కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలోకి వెళ్లి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హేమా హేమీల మీద పోటీ చేసి 4500 పైన ఓట్లు సాధించారు.రెండోసారి మునుగోడు నుండి బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆందోజు శంకరాచారికి టికెట్టు కేటాయించడంతో సోమవారం బిఎస్పీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో ఎమ్మెల్యే అభ్యర్థుల రెండో జాబితా లో నాకు టికెట్ ఇవ్వలేదని ధనుంజయ నేత వర్గీయులు ఆందోళన చేసి గొడవకు దిగారు.

ఎర్రజెండాతోనే ప్రజాసమస్యలు పరిష్కారం

● పలు కుటుంబాలు సీపీఐ(ఎం)లో చేరికలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఎర్రజెండాతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని లక్కవరం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డుసభ్యులు బొమ్మగాని లింగమ్మ సైదులుతో సహా పలు కుటుంబాలు సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజల నుంచి పన్నులు వసూలు చేసి, కార్పోరేటర్లకు అప్పుల రూపంలో దోచిపెడుతూ వాటిని మాఫీ చేస్తున్నాయని విమర్శించారు. ఆచరణకు సాధ్యం కాని పలు హామీల నుంచి సామాన్య ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ పార్టీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.కార్మికులు, రైతులు, రైతుకూలీలు వంటి సామాన్య ప్రజలకు ఎర్రజెండా ఎప్పుడూ అండదండగా ఉంటుందన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాలను కలుపుకొని పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, షేక్ యాకూబ్, నాయకులు తంగేళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సింహ,చింతకుంట్ల వీరయ్య, చందాల భిక్షం, మాడూరి నర్సింహాచారి, సిద్ధిల వెంకటయ్య, వెల్లంశెట్టి వీరస్వామి, నక్కనబోయినచెంబయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్నం వీరమల్లు, తంగిళ్ల గోపరాజు, సేలం సాంబయ్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మాజీహోం మంత్రిని కలిసిన కుంభం



● అందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మాజీ హోం మంత్రి పెద్దలు కుందూరు జానారెడ్డి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మానిక్ రావ్ థాక్రే ని కలిసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గం పరిస్థితులపై భువనగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ తో కలిసి చర్చించినట్లు తెలిపారు. భువనగిరిలో ఎలాంటి గ్రూపులు లేకుండా అంత ఏకతాటిపైకి రావాలని అధిష్టానం సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరిలో హస్తం గుర్తు ప్రజలకు నేస్తంగా మారిందని , భువనగిరి నియోజకవర్గం లో ఎక్కడికి వెళ్లిన ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు .



ప్రపంచకప్ వరుస విజయాలతో

భారత్ జట్టుకు చిన్నారి అగస్త్యరాం అభినందనలు

నవతెలంగాణ-రాజపేట

ప్రపంచ క్రికెట్ కప్ 2023 పోటీలలో వరుసగా ఆరు విజయాలతో భారత జట్టు ప్రత్యేకత చాటుతూ సెమి ఫైనల్ లో స్థానం సంపాదించుకున్న సందర్భంగా రాజాపేటకు చెందిన చిన్నారి బుడమ అగస్త్యరాం తనదైన శైలిలో జట్టుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. చిన్నారి అగస్త్యరాం ను తాత బుడుమ సత్యనారాయణ, నానమ్మ పద్మ, పెదనాన్న నవీన్, పెద్దమ్మ దివ్య ,తండ్రి నిశాంత్, తల్లి మానస, అక్క ఆద్య విశేషంగా అలంకరణ చేసి దేశభక్తిని చాటుకున్నారు. దాదాపు నిమిషం పాటు వీడియోను చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ఎనలేని ప్రశంసలు వచ్చాయి. అందుబాటులో ఉన్న వస్తువులతో తయారుచేసిన ఈ వీడియో ప్రతి ఒక్కరి అభినందనలు అందుకుంది. ఆరు నెలల లోపు ఉన్న అగస్త్యరాం ను విశేష కార్యక్రమాల సందర్భంగా అందుకు అనుగుణంగా తయారుచేసి దేశభక్తిని ఆధ్యాత్మిక చింతనను సమాజం కోసం ఒక ప్రత్యేక మెసేజ్ ను అందించడంలో ఆ కుటుంబం ప్రస్తుత పరి స్థితులను ఉపయోగించుకోవడం పట్ల ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేను గెలిపించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

బి ఆర్ ఎస్ పార్టీ మండల యువజన ముఖ్య నాయకుల సమావేశం సోమవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా యువ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్ హాజరై మాట్లాడారు. యువత అందరూ మన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు ముల్లె నాగేంద్ర బాబు,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు,యూత్ ప్రధాకార్యదర్శి పోల ప్రవీణ్ కుమార్, విద్యార్థి మండల అధ్యక్షులు కంకల మహేష్,జాగృతి అధ్యక్షులు వినయ్, రత్నపురం సురేష్,గణేష్,శివ లు పాల్గొన్నారు.



ప్రారంభానికి నోచని అల్పాహార పథకం

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలలోని అల్పాహార పథకం ప్రారంభం కాలేదు. అల్పాహారానికి చెల్లించే డబ్బులు, వండిన వారికి చెల్లించే రూపాయలు అతి తక్కువగా ఉండడంతో ఎవరు ముందుకు రావడం లేదు. విద్యాశాఖ ఆదేశాల ప్రకారం మండలంలో ట్రయల్ రన్ గా నాలుగు పాఠశాలలో ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. కాగా రాజపేట మండలంలోని 26 ప్రాథమిక, 13 ఉన్నత పాఠశాలలు ఉండగా మొత్తం 39 పాఠశాలలోని వంట చేసే ఏజెన్సీలు ముందుకు రాకపోగా ఇతరులు కూడా సుముఖంగా లేరు. దీంతో ఇప్పటివరకు అల్పాహార పథకం అమలుకు నోచుకోలేదు. రోజుకు ఒక ప్రత్యేకమైన టిఫిన్ లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉదయం 8.45 గంటలకు అందివ్వాలని ఆదేశాలు ఉండగా ఒక విద్యార్థికి ?10 చొప్పున, వంట వండిన వారికి ఎందరున్నప్పటికీ నెలకు 2000 రూపాయల చొప్పున చెల్లిస్తామని ఉత్తర్వులు ఉండగా, పొంతనలేని ధరలు, జీతాలతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలోని అల్పాహార పథకం ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా ఉంది.





బహుజనులంతా ఏకం కావాలి

నవతెలంగాణ-చివ్వేంల

బహుజనులందరూ ఏకమై బీఎస్పీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య సతీమణి వట్టే రేణుకఅన్నారు.సోమవారం ఐలాపురం సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను ఆధ్వర్యంలో ఐలాపురం గ్రామపంచాయతీపరిధిలోని గుర్రం తండాచెందిన సుమారు 50మంది బీఎస్పీలో చేరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని గెలిపించండి..అభివృద్ధిని కొనసాగించండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలిపించి నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని కొనసాగించాలని మండలంలోని నారాయణగూడెం సర్పంచ్ మండలి మల్లయ్య కోరారు.సోమవారం గ్రామంలో ఆయన బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఇంటింటికి వివరిస్తూ రానున్న ఎన్నికల్లో మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మామిడి నాగయ్య, నాయకులు రూపని శ్రీను, ఆరే సతీష్‌రెడ్డి, సుంకరి అచ్చాలు, జానకిరాములు, సైదిరెడ్డి, సైదులు, శంకర్, రాములు, లింగయ్య, నరేందర్, ఓంకార్, సోషల్ మీడియా నిమ్మల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

వేలంగి రాజుకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

వడ్డెర కులానికి చెందిన ఓర్సువేలంగి రాజుకు బీజేపీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బీజేపీ సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య నూనె సులోచన లు అన్నారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయడం లేదన్న పార్టీ నిర్ణయానికి నాయకులు, కార్యకర్తలు కట్టుబడి పని చేయాలని ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య కోరారు. సోమవారం స్థానిక గీత కార్మిక సంఘం భవనంలో ఆ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పోటీ చేయడం లేదన్న నిర్ణయం బాధాకరమైనప్పటికీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జైలులో ఉన్నందున పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలను ఖండిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటి ప్రదాన కార్యదర్శి నూకల శ్రీదర్ రెడ్డి, బువనగిరి పార్లమెంటు కమిటి అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజు, బువనగిరి పార్లమెంటు కమిటి కార్యదర్శి లింగాల యాదయ్య, జిల్లా నాయకులు గద్దపాటి వెంకటేశ్వర్లు, దొమ్మాటి సైదులు, తాళ్ళపల్లి సత్తి రెడ్డి, మండలపార్థీ అధ్యక్షులు దోనాల వెంకట్ రెడ్డి, పసుపులేటి క్రృష్ణారెడ్డి, భండారపు శివరాం ప్రసాద్, కొంపల్లి అశోక్, నీలా యాదయ్య, నాయకులు యం ఏ ఫజల్, నకిరేకంటి సతీష్ కుమార్, యస్‌కే లతీఫ్, మోలుగూరి సునిల్, పోశభోయిన నర్సింహ్మా, గుండాల వెంకన్న, బోల్లెద్దు రామలింగం, పద్మారెడ్డి, మేడి లింగయ్య, మల్లయ్య, బిక్షమయ్య పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ చర్యలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ అన్నారు.సోమవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధత పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాహుల్ హెడ్డే, జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో, ఆదనప కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకట్‌రెడ్డితో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి హాజరయ్యారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ నాగభూషణం, జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్,డీటీడీఓ శంకర్, జిల్లా ఎక్సైజ్ అధికారిణి అనిత, నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండల పరిధిలోని దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన సిలివేరు యాదయ్య(చంటి) ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబెర్ జడ్పీటిసి పాశం సురేందర్ రెడ్డి సోమవారం ఎంపీటీసీ సిలివేరు విష్ణు ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసి, బాధితుని పరామర్శించారు. ఆయన వెంట వస్పురి సంజయ్, శ్రీశైలం, శ్రీకాంత్ ఉన్నారు.



పద్మశాలి సంఘం ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-చండూరు

స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో జరిగినటువంటి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించి పదవి ప్రమాణస్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షులుగా పులిపాటి ప్రసన్న, అధ్యక్షులుగా పున్న బిక్షమయ్య, ఉపాధ్యక్షులుగా జూలూరు ఆంజనేయులు పున్న ధర్మేందర్, కార్యదర్శిగా గంజి యాదగిరి, గంజి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా కర్నాటి మార్కండేయ, సరిపల్లి అంజయ్య, కోశాధికారిగా చిలుకూరు రామ్మూర్తి, ప్రచార కార్యదర్శిగా,చిట్టిపోలు వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా కోమటి ఓంకారం, రావిరాల ఓంకారం,రావిరాల శ్రీను, ఏల సుధాకర్, చెరుపల్లి రమేష్, కర్నాట శ్రీనివాసులు,రాపోలు సత్తయ్య, చెరిపల్లి కృష్ణయ్య, తిరందాసు గోపాల్,ఆనందం వీరేశం, కలిగికొండ మహేష్,రుద్ర యాదగిరి, గంజి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారంచేశారు. రాపోలు నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ శ్రీ కోమటి వీరేశం, ఉభయ దేవాలయాల అధ్యక్షులు రావిరాల నగేష్, కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నామా ప్రవీణ్ మృతి పట్ల సంతాపం తెలిపిన డాక్టర్ రామ్మూర్తియాదవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సూర్యాపేటలోని 43 వ వార్డు కౌన్సిలర్ నామా అరుణ భర్త,కాంగ్రెస్ జిల్లా నాయకులు నామా ప్రవీణ్ సోమవారం హార్ట్ ఎటాక్ రావడంతో ఎల్‌బీనగర్ లోని కామినేని హాస్పిటల్‌కు తరలించగా హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు.విషయం తెలుసుకున్న డాక్టర్ వూరరామ్మూర్తి గాయత్రియాదవ్ వారి ఇంటి వద్ద మృతదేహానికి పూలమాలలేసి సంతాపం తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో తండు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బాబుతోనే తెలంగాణ అభివృద్ధి చెందింది

నవతెలంగాణ- సంస్థాన్‌నారాయణపురం



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ వల్లనే తెలంగాణ అభివృద్ధి చెందిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు అరెస్టుతో తెలంగాణ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుపై కుట్ర చేసిన పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్,ప్రధాన కార్యదర్శి అవ్వారీ సుబ్బారావు,నాయకులు ముత్యాల విజయ్ కుమార్,వలిగొండ మాధవ్,మోగుదల రాములు,విడం రవీందర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-వేములపల్లి



మండలంలోని ఆమనగల్ గ్రామంలో డీపీఎం రామలింగయ్య సోమవారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు జీరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం జీరాక్స్, పట్టేదారి పాస్ పుస్తకం జీరాక్స్ కాపీలను తీసుకువచ్చి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం అనూక్, సీసీ రమణయ్య, జిల్లా సమైక్య అధ్యక్షురాలు కొంచెం నాగమణి, బుక్ కీపర్ దివ్య, సభ్యులు లూర్దమ్మ, సైదమ్మ, జానమ్మ, శ్రీలత,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలం రామచంద్రాపురం గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ మైలారం మౌనిక బాలకృష్ణ, వార్డు సభ్యులు భువనగిరి నవీన స్వామి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో సోమవారం చేరారు. వారికకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని అందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, భువనగిరి వెంకటేష్ పాల్గొన్నారు.



'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'



నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయేటటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొండమల్లేపల్లి, చెన్నారం, పెండ్లిపాకల, గన్యా నాయక్ తండ గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన 100 కుటుంబాలు కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలునాయక్ పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సిరాజ్ ఖాన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద ధనంజయ, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ చుండూరు వెంకటేశ్వర్లు, బీ అనిల్ కుమార్ యాదవ్ ,గౌరీ వెంకటేశ్వర్లు, కే శ్రీనివాస్, గోపాల్, యాదయ్య ,రవి ,చంద్రయ్య, మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోరారు. సోమవారం మండలంలోని వల్లభాపురం, నడిగూడెం, ఓగోడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు చింతల సోమన్న, సర్పంచులు అబ్బగోని విజయలక్ష్మి శ్రీనివాస్, మాదా నాగరాజు, ఏకుల కవిత విజయ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు మాజీ సర్పంచులు భీమనబోయిన వెంకటేశ్వర్లు, దొరేపల్లి యాదగిరి పాల్గొన్నారు. అలాగే నకిరేకల్ పట్టణంలో 20వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెవుగొని రాములమ్మ సైదులు, దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ దైద పరమేశం, స్థానిక నాయకులు ఎస్కే అమీర్ పాషా పాల్గొన్నారు.

'ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతావు కేసీఆర్'

నవతెలంగాణ-దేవరకొండ

2014-2018 ఎన్నికల ప్రచారం సందర్భంగా దేవరకొండ లొ జరిగిన బహిరంగసభ లొ ఇచ్చిన ఒక్క హామీ నెరవెర్చలెదని, నేడు జరిగే ప్రజా ఆశీర్వాద సభ లో ఎ మొఖం పెట్టుకొని సీఎం కేసీఆర్ దేవరకొండ కు వస్తున్నారో ప్రజలకు తెలపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నక్కలగండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకొని కూర్చుని ప్రాజెక్టు పూర్తి చేస్తా అన్న కెసిఆర్ నక్కలగండి ప్రాజెక్టు పురోగతి పై నేడు చెప్పాలని డిమాండ్ చేసారు. డిండి ప్రాజెక్టు లొకి శాశ్వతం గా నీళ్లు వచ్చె విధంగా జీవో విడుదల చేయాలన్నారు. దేవరకొండ ను జిల్లా గా ప్రకటించి గిరిజన జిల్లా గా గుర్తించాలని డిమాండ్ చేసారు. కెసిఆర్ ఇచ్చిన ఎ ఒక్క హామీ అమలు చెయలెదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, జిల్లాకార్యవర్గ సభ్యులు బోడ శ్రీశైలం , జల్దా భాస్కర్ , సోమిరెడ్డి రాజు, గోపి ,సందీప్, తదితరులు పాల్గొన్నారు.



వారివన్నీ మాయ మాటలే

నవతెలంగాణ-నిడమనూరు

బీఆర్ఎస్ నాయకులు చెప్పేవన్నీ మాయ మాటలే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్జున సాగర్ నియోజక వర్గ ఇంచార్జి కుందూరు జయవీర్ రెడ్డీ అన్నారు. సోమవారం మండలంలోని ముకుందా పురం గ్రామంలో రేఖ వేంకట రమణ ఫౌంక్షన్ హాల్లో గ్రామానికీ చెందిన మాజి మార్కెట్ చైర్మన్ నూకల వేంకట రెడ్డీ అధ్వర్యంలో ఇద్దరూ వార్డు మెంబర్లు సుమారు నూట ముప్పై కుటుంబాలు బిఅర్ఎస్ కి రాజీనామా చేసి కాంగ్రెస్స్ పార్టీలోకి వెళ్ళారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి వల్లభ్ రెడ్డీ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం శివ మారయ్యా నర్సింగ్ విజయ్ ఎంపిటిసి మంజుల శ్రీను గజ్జి మదు సత్యం జంపుల శివ మందారి శివరామ కృష్ణా తదితులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్

నవతెలంగాణ-హాలియా

అధికార పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. సోమవారం హాలియా మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ అన్నే పాక శ్రీనివాస్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలంలోని కాసారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సర్పంచ్ నోముల భాగ్యలక్ష్మి-యాదయ్య యాదవ్ సోమవారం టిఆర్ఎస్ కు రాజీనామా చేసి దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు సుమారు 150 కుటుంబా లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి,దేవరకొండ ఎంపీపీ జానీ యాదవ్దే,వరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,మాజీ మున్సిపల్ చైర్మన్ వడిత్య దేవేందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్మక్కమల్ల వెంకటయ్య గౌడ్, సిరందాసు లక్ష్మమ్మ-కృష్ణయ్య,డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు,యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, బిక్కు నాయక్ , సుక్కు నాయక్ నల్లగాసు విజయ్ యాదవ్.అశోక్ గౌడ్. అంజయ్య. సోషల్ మీడియా కోఆర్డినేటర్ నర్రా బాలు భరత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్



సోమవారం పట్టణంలోని 1,2,3 వార్డులలోని సుమారు 100 మంది యువకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఏర్పుల హరికృష్ణ, కోపల్లి బిక్షం రెడ్డి, జాల వెంకన్న, ఏశబోయిన పాండు, ఏశబోయిన సైదులు, జాల ప్రవీణ్, జాల జైపాల్, భూపతి సాయి, వినయ్, ఏశబోయిన లింగస్వామి, దుర్గం బన్నీ జక్కల గణేష్, ఏర్పుల దిలీప్ కుమార్, తండు రమేష్, దేవుల పల్లి వెంకన్న, మేడిపల్లి సాయి, ఫాయజ్, జహంగీర్, పొట్ట బత్తుల సాయి, పవన్ కళ్యాణ్, దైద రామకృష్ణ రెడ్డి, వీరేందర్ రెడ్డి, చిట్టిప్రోలు శ్రీకాంత్, వనం నరేష్, రాపోలు ప్రకాష్, వజ్జ వీరయ్య, హరీష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

అధికారులు విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

నవతెలంగాణ-పెద్దవూర

బూత్ లెవల్ అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని, విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎంపీడీఓ రమేశ్ దీనదయాళ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఎంపీఓ విజయకుమారీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులకు చేపట్టిన శిక్షణ కార్యక్రమంలో సూచనలు చేశారు. ఎలక్టోరల్ రోల్ తయారులో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర ఉంటుందన్నారు. క్రొత్తగా ఓటరు జాబితాలో చేరే వారికి ఫారం-6, తొలగింపుకు ఫారం-7, తప్పుల సవరణకు ఫారం-8 ఇవ్వడం చేయాలన్నారు. అర్హులందరు ఓటు నమోదు చేసుకునేలా చూడడం, ఓటరు జాబితా ప్రదర్శన, పోలింగ్ కేంద్రాల మార్పుకు సహకరించడం బూత్ స్థాయి అధికారుల బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాకు నాయక్, ఉపాధి సిబ్బంది శ్రీను, ఏఎన్ఎం లు విజయలక్ష్మి, చంద్రకళ పాల్గొన్నారు.

ఇందిరాబాయికి జెడ్పీచైర్మెన్ నివాళులు

నవతెలంగాణ-నార్కట్ పల్లి

మండల పరిధిలోని చిన్న నారాయణపురం గ్రామ సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్ భార్య కొత్త ఇందిరా బాయి అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం ఆమె మృతదేహానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, మండల రైతు బంధు అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, సర్పంచులు బాలకృష్ణ , బద్దం రాం రెడ్డి , కర్నాటి ఉపేందర్ ,దుబ్బ మధు , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో వివక్ష గురైన మిర్యాలగూడను జిల్లా చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మిర్యాలగూడ ఎన్నికలు ప్రచారంలో స్పష్టమైన ప్రకటన చేయాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ జాడి రాజు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ షరీఫ్ అహ్మద్, జ్వాల వేంకటేశ్వర్లు, మాడ్గుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా సాధన సమితి అధ్వర్యంలో సోమవారం చేపట్టిన ర్యాలీలో వారు పాల్గొని ప్రసంగించారు. ర్యాలీ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు వజ్జాగిరి అంజయ్య,మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళపల్లి రవి, దాసరాజు జయరాజు, మహిళా నాయకురాలు ఆకుల పరమేశ్వరి, హస్లి, జోసెఫ్, దశరథ, కోలా సైదులు, చెన్నూరి రంగా రావు,సత్యనారాయణ, గుప్తా, వెంకన్న, నాయుడు,శ్రీను, నసీరుద్దీన్ బాబా,వెంకన్న, కాశయ్య మచ్చ సైదులు, నాగేష్, రాంరెడ్డీ, తదితరులు పాల్గొన్నారు.అనంతరం మిర్యాలగూడ జిల్లా చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

దేవరం వెంకటమ్మ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-మోతె

దేవరంవెంకటమ్మ(80) సీపీఐ(ఎం)కు చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం అనారోగ్యంతో ఆమె హైదరాబాద్‌లో మృతి చెందారు.మండలంలోని రావిపహాడ్‌లో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు.మృతురాలి మృతదేహాన్ని ఆయన సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, నాయకులు వెలుగు మధు,చేగువేరా, బాపనపల్లి నాగయ్య, ఎర్రబోయిన మల్సూరు, ములకలపల్లి మల్సూరు, శిల్పకుంట్ల మాజీ ఎంపీటీసీ తొట్ల పద్మ, అచ్చయ్య, తొట్ల లింగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిలుకూరు

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 పథకాలపై ఆకర్షితులై తమ పార్టీలో చేరుతున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆచర్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్‌కు 100 మంది రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా వారి అందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు.కాంగ్రెసఎన్నికల మేనిఫెస్టో ప్రవేశపెట్టిన 6 పథకాలపై ప్రజలు ఆకర్షితులై తమపార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య,జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు, బేతవోలు సర్పంచ్ వట్టికూటి చంద్రకళ, నాగయ్య, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, యడవెల్లి పుల్లారావు,ఎస్‌కె సోంధుమియా,రాయబారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలుస్తా

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని,అధిక మెజార్టీతో గెలిచి తీరుతానని బీఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. మాజీ కౌన్సిలర్ కుంభం రజిత నాగరాజు, బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్ అక్బర్ ల ఆధ్వర్యంలో సుమారు 600 మంది బీఎస్పీలో చేరిన సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.75 ఏండ్లుగా అగ్రవర్ణ అహంకార నేతలకు ఓట్లు వేసి బానిసలై బతుకుతున్న బహుజనులు ఈరోజు చైతన్యవంతులయ్యారని పేర్కొన్నారు.రోజు రోజుకు బలపడుతున్న బహుజనవాదాన్ని గెలిపించుకోవాలని కోరారు.నూటికి 95శాతం ఉన్న బహుజనులు ఓటర్లుగా మిగిలిపోకుండా ఎమ్మెల్యేగా తన గెలుపు కు కృషి చేయాలని కోరారు.బీఆర్ఎస్‌పై, మంత్రి జగదీశ్‌రెడ్డిపై ప్రజల్లో తీవ్రవ్యతిరేకత నెలకొందన్నారు.అగ్రవర్ణాల అభ్యర్థుల మధ్య బీఎస్పీ విజయభేరి మోగించడం ఖాయమని పేర్కొన్నారు.

మహిళా ప్రాంగణంలో పాత వస్తువుల విక్రయాలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)లో 1990 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఉన్న ఇనుము, ప్లాస్టిక్, స్టీల్ వస్తువులను విక్రయిస్తున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఏ. అనిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 08682 244416 ను సంప్రదించాలని తెలిపారు. అలాగే జిల్లాలోని మహిళా కేంద్రం ప్రాంగణంలో ఉన్న వర్మి కంపోస్ట్ 3షెడ్‌లు కిరాయికి ఇవ్వబడునని తెలిపారు.